# బాలమిత్ర

- వాసంతి మాఘుపు.

## మేలుకో!

పాపా పాపా మేలుకో
పండ్లు తెల్లగ తోముకో

మొగమూ బాగా కడుగుకో
ఉతికిన బట్టలు తొడుగుకో

పలకా బలపం తీసుకో
బడికి వేళకు చేరుకో

అ ఆ ఇ ఈ దిద్దుకో
ఆటా పాటా నేర్చుకో

హాయిగ ఇంటికి చేరుకో
కలలు కంటు నిద్దరపో.

- జై సీతారాం.

## తెలుసుకుందాం!

పునశ్చరణ = మళ్ళీ మళ్ళీ చదవడం.
పురశ్చరణ = మననం చేసుకోవడం.
పినాకపాణి = శివుడు
కోదండపాణి = రాముడు
దండపాణి = యముడు
కృపాణి = కత్తి
శంఖపాణి = విష్ణువు, ఇంద్రుడు
శక్తిపాణి = కుమారస్వామి
శూలపాణి = శివుడు
చక్రపాణి = విష్ణువు

## Can you find the word?

1. This word a 5 character word which means “squeeze between a finger and thumb or a small amount that can be hold in between thumb and another finger.”
2. Ignoring first character means “A measuring unit, approximately 2.54 cm.”
3. Fourth, Fifth, Second and Third form a word which means “front of the lower Jaw”.
4. First, Second and Third characters form a word, which means “short pointed piece of metal used for fastening things together and also Personal Identification Number”.
5. Fourth, Fifth, Second and First characters form a word, which means “fried oblong strip of potato and also a part in computer”.

**What is it?**


## Tricky questions – Smart Answers

Q. What is QTπ?
A. Cuty Pie.

Q. Tell a bird carrying ‘*Wide Area Network*’?
A. S**WAN**.

Q. What city has a cat in it?
A. Mus**cat**.
(Some more in next issue)

## Cross Word for kids




**Across :**

1. White powdery substance seen in winter (form of water). A Disney princess name starts with it followed by a color. (4)
6. An English alphabet (formed by a curved line) having vertical and horizontal symmetry. (1)
7. Platform on wheels for transporting goods. Bus powered by electricity from an overhead wire. (7)
10. Number in 'Height'. (5)
11. Symbol for Radium. (2)
13. Hanging ice formed when dripping water freezes. Order changed to 5,3,1,2,4,6 (6)
14. Slightly wet or Damp. (5)
16. Abbreviation of 'Industrial Training Institute'. (3)
18. On no occasion, at no time. (5)
21. Same as 11 across.(2)
22. Solid rock or mineral from which metal is obtained. You can find it in 'Bangalore', 'Score' and also in 'Store'. (3)
23. Morally bad, harmful. (4)

**Down :**

1. Ice → Water →? (5)
2. 'Non Resident Indian' in short. (3)
3. Eskimo's snow hut, jumbled. (5)
4. Shrill sound made by blowing through a narrow opening between the lips. Sixth character moved to second place. (7)
5. Bachelor of Engineering. (2)
8. Move into sloping position. Jumbled. (4)
9. Spell of weeping. Loud wordless sound uttered. Bottom to top (3)
12. Wire of rod for transmitting or receiving radio waves. (6)
15. Series of 6 balls bowled in Cricket; Above; Excessively. (4)
17. Three times. Monthly, Bi-monthly, ___-monthly. (3)
18. Not 'YES'; But found in 'KNOW', 'SLOT' and 'KNOT'. (2)
19. What is common between '+ve' and '-ve'. (2)
20. A note in Music scale like 'DO'. (2)

Sanghamitra

**Send your answers (Crossword and 'Can you find the word?') to the below address or e-mail on or before *September 15*.**

**e-mail : susri@sanghamitra.org**
**Mailing Address: Editor, Sanghamitra, 12450 Lyric Ct. Saint Louis, MO 63146.**

## Can you answer?

1. 'An explosive item' in 'Old name of capital of Maharashtra'. (4)

**Bomb**ay

## తనకు మాలిన ధర్మము

ఒక ఊరిలో రామయ్య అనే వ్యక్తి వ్యాపారము చేసికొంటూ జీవించసాగెను. అతను ఒక గాడిదను, కుక్కను పెంచుకోసాగెను. కుక్క అతని ఇంటిని కాపలాకాస్తూ, గాడిద అతని సామానును అంగడికి చేర్చడములో సహకరిస్తూ యజమాని రక్షణలో జీవించసాగాయి. ఇలా కొంతకాలము సాగిన తరువాత ఒకసారి కుక్క (ఊరిలో తిరిగి వీధి కుక్కలను చూసి) తన యజమాని తనకు కడుపునిండా అన్నము పెట్టడములేదని, పైగా చచ్చేంత చాకిరీ చేయించుకుంటున్నాడని తలపోసి, తన కర్తవ్యాన్ని సక్రమముగా నిర్వర్తించక రాత్రి సమయములో చక్కగా నిదురించసాగింది. ఇది కనిపెట్టిన గాడిద కుక్కకు నచ్చజెప్పబోగా, కుక్కదాని సలహాను వినలేదు సరికదా కసిరికొట్టింది. చేసేది లేక గాడిద మౌనం వహించింది.

ఒక రోజు అర్ధరాత్రి సమయములో ఒక దొంగ యజమాని ఇంట చొరబడడం గమనించి కూడా కుక్క మొరగలేదు. అది చూసిన గాడిద "దొంగ ఇంట చొరబడుతున్నాడు. ఇప్పుడైనా నీవు మొరగనిచో స్వామి ద్రోహము చేసినట్లౌతుంది. నీకు అన్నము పెట్టి పోషిస్తున్న యజమానికి నమ్మకద్రోహము చేయడం తగదని" కుక్కను మందలించింది. కుక్క గాడిద సలహాను తిరస్కరించింది. చేసేది లేక గాడిద తన యజమానిని నిదురలేపవలెనన్న ఉద్దేశ్యముతో ఓండ్రపెట్టడం మొదలు పెట్టెను. దొంగ మెల్లిగా అక్కడి నుండి తప్పించుకొనెను. యజమాని నిద్రాభంగమైనదని తలచి, కోపమున గాడిదను బడితతో చావమోదెను. ఆ దెబ్బలకోర్వలేక గాడిద ప్రాణములు విడిచెను.

**నీతి** : పరాధికారము పైన వేసుకొని హాని తెచ్చుకోరాదు.

### నీతి పద్యము

వినదగునెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
కనికల్లనిజము దెలిసిన
మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ!

**అర్థములు** :

వినదగు = వినవలెను
వేగపడక = తొందరపడక
వివరింపదగున్ = ఆలోచించవలెను
కల్ల = అబద్ధము

**తాత్పర్యము**: ఎవ్వరు ఏ విషయాన్ని గూర్చి వివరించినా ముందు ఆ విషయమును వినవలయును. విన్నవెంటనే ఆవేశపడకుండా దానిని గూర్చి ఆలోచించి, విన్నదానిలో సత్యమెంతో, అసత్యమెంతో తెలుసుకున్నవాడే ఈ ధరణిలో నీతిమంతుడు.

*సత్యము - అహింస, ఒకదానితో ఒకటి ముడిపడి వున్నాయి. వాటిని విడదీయటం సాధ్యం కాదు. అవి ఒకే నాణెంలోని బొమ్మ, బొరుసూ. - **మహాత్మాగాంధీ.***

Sanghamitra